సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ
- ఎంవీపీ సెక్టార్–3లో ఎంపీ విస్తృత ప్రచారం


జాలరిపేటలో సహపంక్తి భోజనం చేస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ


ఎన్నికల ప్రచారంలో భాగంగా హోలీ జరుపుకొంటున్న యువతతో సెల్ఫీ దిగుతున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీ కాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. జనం కోసం.. జనంలోనే పేరిట చేపట్టిన పాదయాత్ర సోమవారం 18వ వార్డులో కొనసాగింది. ప్రజలు నీరాజనాలు అందుకుంటూ తూర్పు నియోజకవర్గంలో విస్తృతంగా సాగుతున్న ఈ యాత్రలో భాగంగా ఎంపీ ఎంవీవీ 71వ రోజు 18వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమాన్ని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజాకర్షక పాలనను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్న గెలుపుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఓటర్లు అఖండ మెజారిటీతో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. గతంలో ప్రజా శ్రేయస్సు కోసం ఇంతలా పనిచేసిన పార్టీ లేదన్నారు. గత ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచి చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరువ చేసిందని చెప్పారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ గెలుపు ద్వారా విశాఖ పరిపాలన రాజధాని కావడంతో పాటు రాష్ట్ర ప్రగతి వేగంగా జరుగుతుందన్నారు. హోలీ జరుపుకొంటున్న యువతతో ఎంపీ ఎంవీవీ సెల్ఫీ దిగి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జాలరిపేటలో సహపంక్తి భోజనం

ఎంవీపీ కాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ సోమవారం 19వ వార్డు జాలరిపేటను సందర్శించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పలువురు గ్రామస్తులతో మాట్లాడి, పరిష్కారానికి భరోసా ఇచ్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని స్థానికులను ఆరా తీశారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాడ మోదుల నూకమ్మ, జగ్గారావు ఇంట్లో గ్రామపెద్దలు, పార్టీ శ్రేణులతో కలిసి ఎంవీవీ సహపంక్తి భోజనం చేశారు. పార్టీ వార్డు నాయకులు దాసు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు


పార్టీలోకి చేరిన యువతతో ఎంపీ ఎంవీవీ

ఎంవీపీ కాలనీ: జీవీఎంసీ 19వ వార్డుకు చెందిన యువత భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం సాయంత్రం లాసన్స్ బే కాలనీలోని ఎంపీ ఎంవీవీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ.. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా రంజక పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు యువకులు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. కుల, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నారంటూ ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ కొనియాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌కు మరోసారి అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గంపల వెంకట రామచంద్రరావు, సూరాడ దాసు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హోలీ


కృష్ణా కళాశాల రోడ్డులో హోలీ పండగలో యువత కేరింతలు


ముడసర్లోవ వద్ద రంగులు పూసుకున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు


పెదగదిలిలో రంగులు పూసుకున్న చిన్నారులు

ఆరిలోవ : ఆరిలోవ ప్రాంతంలో హోలీ పండగ సోమవారం సందడిగా సాగింది. పిల్లల నుంచి పెద్దల వరకు రంగులు పూసుకుని ఉత్సాహంగా గడిపారు. కొందరు యువకులు రంగులతో పాటు కోడి గుడ్లు పక్కవారి తలపై వేసి రంగులు పూశారు. పెదగదిలిలో చిన్నారులు రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ముడసర్లోవ వద్ద ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పరుగులు తీస్తూ ఒకరికొకరు రంగులు రాసుకున్నారు. ఆరిలోవ కాలనీ, దుర్గాబజార్, టీఐసీ పాయింట్, బాలాజీనగర్, తోటగరువు, చినగదిలి, రవీంద్రనగర్, ఆదర్శనగర్, విశాలాక్షినగర్, తదితర ప్రాంతాలలో హోలీ సందడి చేశారు.

మద్దిలపాలెం : హోలీ సంబరాలు సోమవారం అంబరాన్నంటాయి. కృష్ణా కళాశాల ప్రధాన రోడ్డులో యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. పిఠాపురం కాలనీ, మద్దిలపాలెం, హెచ్‌బీ కాలనీ, భానునగర్, రజకవీధి, ఇసుకతోట, జీఆర్‌నగర్ కాలనీ, సింహాద్రిపురం కాలనీలో యువకులు హోలీ సంబరాలు చేసుకున్నారు.

క్లుప్తంగా

ఘనంగా అయ్యప్పస్వామి జన్మనక్షత్ర వేడుకలు

మద్దిలపాలెం : శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి జన్మనక్షత్ర వేడుకలను కొత్త వెంకోజీపాలెంలో శ్రీగౌరీ జ్ఞానలింగేశ్వర స్వామి ఆలయంలోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి సూర్యప్రకాశ్ శర్మ, సుబ్రహ్మణ్యశాస్త్రి, బాల భాస్కరశర్మ.. స్వామికి పంచామృతాభిషేకాలు జరిపారు. విశేష అలంకరణ అనంతరం భక్తులకు దర్శన కల్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా మండపం వేసి అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో భజనల చేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించారు.

13వ వార్డు శివాజీనగర్‌లో ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ: జీవీఎంసీ 13వ వార్డు శివాజీనగర్‌లో ముస్లింలకు నూర్ బాషా సోమవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ పాల్గొని ముస్లింలతో కలిసి నమాజు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ముస్లింలు వైఎస్సార్‌సీపీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్


గంజాయి నిందితుడితో జీఆర్పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వేస్టేషన్‌లో గంజాయి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని గవర్నమెంట్ రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం.. డిప్యూటీ సూపరింటిండెంట్ ఆఫ్ రైల్వే పోలీసు (డీఎస్‌ఆర్పీ), బి.మోహనరావు ఆదేశాలతో జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో జీఆర్పీ ఎస్‌ఐ జి. శ్రీనివాసరావు, ఆర్పీఎఫ్ ఏఎస్‌ఐ అనంతరావులు సిబ్బందితో సోమవారం రైల్వేస్టేషన్‌లో పలు ప్లాట్‌ఫారాలను తనిఖీచేస్తుండగా బి.పవన్‌కుమార్ బ్యాగులో 3.5 కిలోల గంజాయిని గుర్తించారు. దీనికి విలువ రూ.17,500 ఉంటుందన్నారు. విశాఖ మీదుగా చెన్నైకి గంజాయి తీసుకువెళ్తున్నట్లు విచారణలో అంగీకరించినట్లు జీఆర్పీ సిబ్బంది తెలిపారు. పవన్‌ను అరెస్టు చేసిన రిమాండు నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు జీఆర్పీ ఎస్‌ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం


వాసు

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. కంచరపాలెం ధర్మానగర్‌లో నివసిస్తున్న ఇమ్మిడిశెట్టి వాసు గొల్ల కంచరపాలెంలోని అతడి అక్క ఎం.గుణవతి ఇంటికి వెళ్లాడు. తిరిగి ఈ నెల 22న ఇంటికి వెళ్లమని అతడి అక్క ఆటోకు డబ్బులు ఇచ్చి పంపించింది. అప్పటి నుంచి వాసు ఆచూకీ కానరాలేదు. అంతటా వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఫిర్యాదు చేశారు. వాసుకు మతిమరపు ఉందని, ఎక్కడికి వెళ్లాడో తెలియలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కరుణించు.. పైడిమాంబ

- నేడు అమ్మవారి ముగింపు జాతర
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు


పైడిమాంబ అమ్మవారు


అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

ఆరిలోవ: జాతీయ రహదారిని ఆనుకొని డెయిరీ ఫారం వద్ద కొలువుదీరిన పైడిమాంబ అమ్మవారి జాతర ముగింపు మహోత్సవాలు మంగళవారం జరగనున్నాయి. 14 గ్రామాల ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్న పైడిమాంబ అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవాలు ఈ నెల 18 నుంచి జరుగుతున్న విషయం తెలిసిందే. ముగింపు జాతరకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆరిలోవ పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. వేడుకల్లో భాగంగా సోమవారం కలశ పూజ చేశారు. సుమారు 1000 మందికి పైగా మహిళలు కలశాలతో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి క్షీర, జలాభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల రామలక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆలయం నుంచి పాత డెయిరీ ఫారం మీదుగా ఆదర్శనగర్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర విద్యుత్ దీపాలంకరణ చేశారు. భక్తులు ఇబ్బంది పడకుండా క్యూలు ఏర్పాటు చేశారు. 70 మంది ఆరిలోవ పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు.

సిటీ బస్సుల రూటు మళ్లింపు

నగరం నుంచి డెయిరీఫారం, రవీంద్రనగర్ వెళ్లే సిటీ బస్సుల రూటు మళ్లించినట్లు ఆరిలోవ సీఐ గోవిందరావు సోమవారం ప్రకటించారు. సిటీ బస్‌లు హనుమంతవాక నుంచి బీఆర్‌టీఎస్‌లో పెదగదిలి, చినగదిలి, అంబేడ్కర్ కూడలి, తోటగరువు మీదుగా రవీంద్రనగర్ చేరుకుంటాయన్నారు. మంగళవారం ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ రూటులో సిటీ బస్సుల రాకపోకలు సాగుతాయన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు ఆయా రూట్లలో బస్సులు నడపాలని కోరారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం..

జాతర కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూలు ఏర్పాటు చేశాం. సాము గరిడీలు, కోలాటం, పుల వేషాలు, తప్పెటగుళ్లు, పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఏర్పాటు చేశాం.

– మీసాల రామలక్ష్మణ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న పీతల గోవింద్

బీచ్ రోడ్డు: అనారోగ్యానికి గురై అత్యవసరంపై ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న నీలాపు మురళీకి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. జీవీఎంసీ 22వ వార్డులో నివాసం ఉంటున్న నీలాపు మురళీకి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అత్యవసరంపై ఒక కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందించారు. ఈ విషయాన్ని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు తెలియడంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.65 వేలు చెక్కు సోమవారం ఎంపీ కార్యాలయానికి వచ్చింది. ఈ చెక్కును నీలాపు మురళీకి పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్ అందజేశారు.

విశాఖ పశ్చిమలో సీపీఐ పోటీ


దాబాగార్డెన్స్: విశాఖలో సీపీఐ పోటీ చేయాలని నిర్ణయించిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి తెలిపారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థుల వివరాలను రాష్ట్ర నాయకత్వానికి నివేదించామన్నారు. విశాఖ పార్లమెంట్ స్థానానికి కూడా పోటీ చేసే ఆలోచన ఉందన్నారు. సీపీఐ విశాఖ జిల్లా సమితి కార్యవర్గ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో పక్కా గృహాలకు కృషి


13వ వార్డు శ్రీకృష్ణాపురం సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ: జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణాపురంలో పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తానని విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ హామీ ఇచ్చారు. జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, ధారపాలెం, శ్రీకృష్ణాపురం గ్రామాలకు సంబంధించి ×మేము సిద్ధం, మా బూతు సిద్ధం÷సభ సోమవారం శ్రీకృష్ణాపురంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నిబద్ధతతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతూ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మాజీ సీఎం చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ పేరిట మహిళలను మోసం చేసిన సంగతి మరిచిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, నగర మహిళా అధ్యక్షురాలు నల్ల కృపాజ్యోతి, వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలో లింగేశ్వరరావుకు బంగారు పతకాలు



గోల్డ్ మెడల్స్, షీల్డులతో లింగేశ్వరరావు

ఉక్కునగరం: జాతీయ మాస్టర్ బ్యాడ్మింటన్ పోటీల్లో స్టీల్‌ప్లాంట్ మాజీ ఉద్యోగి బీవీఎస్‌కే లింగేశ్వరరావు రెండు బంగారు పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో హర్యానా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోనెక్స్ – సన్‌రైజ్ 46వ ఇండియన్ మాస్టర్స్ జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ 2024 పోటీలు నిర్వహించారు. ఈ నెల 14 నుంచి 23 వరకు జరిగిన పోటీల్లో దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలకు చెందిన 1,780 మంది క్రీడాకారుల పాల్గొన్నారు. లింగేశ్వరరావు డబుల్స్ 55+ కేటగిరీలో చెన్నైకు చెంది డాక్టర్ మారన్ తంగవేలుతో పోటీపడి బంగారు పతకం సాధించారు. అదే విధంగా 55+ మిక్స్‌డ్ కేటగిరీలో పూణేకు చెందిన రాజశ్రీ భావేతో పాల్గొని మరో బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు బంగారు పతకాలు సాధించిన ఏకైక క్రీడాకారుడు లింగేశ్వరరావు కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయనను ఉక్కు అధికారులు, పలువురు క్రీడాకారులు, పలు సంఘాల ప్రతినిధులు అభినందించారు.

తూర్పులో వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు

ఆరిలోవ: వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఆ పార్టీ అనుబంధ విభాగాలకు అధ్యక్షులను సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. నియోజకవర్గంలో 1, 2 క్లస్టర్లలో 12 విభాగాలు, 3, 4 క్లస్టర్లలో 11 విభాగాలలో అధ్యక్షుల నియామకాలు చేపట్టారు.

క్లస్టర్–1లో..

మహిళా విభాగం అధ్యక్షురాలు	కార్కేట్ శిరీష
బీసీ సెల్ అధ్యక్షుడు	బొట్ట కనకరాజు
ఎస్సీ సెల్ అధ్యక్షుడు	జామి సతీష్
ఎస్టీ సెల్ అధ్యక్షుడు	గొర్లె అప్పారావు
మైనారిటీ సెల్ అధ్యక్షుడు	మహ్మద్ మక్బుల్
స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు	బి.వినోద్
వీవర్స్ వింగ్ అధ్యక్షుడు	బేత దుర్గారావు
వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు	పిల్లి వీర్రాజు
వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు	మన్యాల ఈశ్వరరావు
పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు	విజేత రాజు
వాణిజ్య విభాగం అధ్యక్షుడు	నంబాల అప్పారావు
క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు	చార్లెస్

క్లస్టర్–2లో..

మహిళా విభాగం అధ్యక్షురాలు	మజ్జి జ్యోతి
బీసీ సెల్ అధ్యక్షుడు	ఉమ్మడి అప్పారావు
ఎస్సీ సెల్ అధ్యక్షుడు	మద్దుల జయమ్మ
ఎస్టీ సెల్ అధ్యక్షుడు	కె.భాస్కర్‌కుమార్..
మైనారిటీ సెల్ అధ్యక్షుడు	మహ్మద్ మహబూబ్ అలీ
స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు	కె.ప్రసాద్‌బాబు
వీవర్స్ వింగ్ అధ్యక్షుడు	పి.సాంబశివరావు
వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు	బర్ల మంగరాజు
వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు	సారవకోట శ్రీను
పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు	కోడూరు శ్రీను
వాణిజ్య విభాగం అధ్యక్షుడు	వాసుపల్లి వెంకటపతిరాజు
క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు	నక్కాని సత్యవతి

క్లస్టర్–3లో ..

మహిళా విభాగం అధ్యక్షురాలు	వారి నాగమణి
బీసీ సెల్ అధ్యక్షుడు	తోటపల్లి శ్రీనివాసరావు
ఎస్సీ సెల్ అధ్యక్షుడు	సీహెచ్ సన్యాసిరావు
మైనారిటీ సెల్ అధ్యక్షుడు	తోఫిక్
స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు	దల్లి పవన్
వీవర్స్ వింగ్ అధ్యక్షుడు	బజ్జ సత్యఅప్పలరావు
వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు	గొలగాని లక్ష్మి
వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు	బొండా వెంకటరావు
పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు	గుర్రాల శ్రీను
వాణిజ్య విభాగం అధ్యక్షుడు	బొట్టా సాయి
క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు	నడింపల్లి రమణ


క్లస్టర్–4లో..

మహిళా విభాగం అధ్యక్షురాలు	ఒమ్మి పోలరత్నం
బీసీ సెల్ అధ్యక్షుడు	బుగత ఏసురత్నం
ఎస్సీ సెల్ అధ్యక్షుడు	వెంకట సాయికళ
ఎస్టీ సెల్ అధ్యక్షుడు	తుడుము మరియమ్మ
మైనారిటీ సెల్ అధ్యక్షుడు	మహమ్మద్ నిజాముద్దీన్
స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు	బుద్దాల సాయికిరణ్
వీవర్స్ వింగ్ అధ్యక్షుడు	సూరిశెట్టి రావులు
వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడు	దలాయ్ త్రివేణి
వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు	పిలక మధుసూదనరెడ్డి
పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు	మంగళగిరి సత్యనారాయణ
వాణిజ్య విభాగం అధ్యక్షుడు	పులగం సూర్యనారాయణరెడ్డి

31న స్విమ్మింగ్ పోటీలు

ఎంవీపీ కాలనీ: స్థానిక జీవీఎంసీ ఎస్3 స్పోర్ట్స్‌లో ఈ నెల 31న స్విమ్మింగ్ పోటీలు జరగనున్నాయని నిర్వాహకుడు సహాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారుల నుంచి యువత వరకు స్విమ్మింగ్ క్రీడాకారులను 5 గ్రూపులుగా విభజించి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 20 ఏళ్లలోపు వయసున్న వారు ఓపెన్ కేటగిరిలోనూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. 50, 100, 200, 400 మీటర్స్ ఫ్రీస్టైల్‌తో పాటు 50, 100 మీటర్స్ బటర్‌ఫ్లై, 50, 100 మీటర్స్ బ్లాక్‌స్ట్రోక్, 50, 100 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్, 200 మీటర్స్ ఇండివిడ్యువల్ కేటగిరిల్లో ఈ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి గలవారు ఈ నెల 29వ తేదీలోపు https://forms.gle/Q6 aMi7 hTHtBi6 RjeA వెబ్ ‌ఐట్‌లో లింక్ ద్వారా రిజిస్ట్రార్ చేసుకోవాలన్నారు. ఎంవీపీ కాలనీ ఏఎస్ రాజా గ్రౌండ్ పక్కనే ఉన్న ఎస్3 స్పోర్ట్స్ ఏరీనాలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు సహాని తెలిపారు. పూర్తి వివరాలకు 94416 70505, 96761 65320 నంబర్లను సంప్రదించాలన్నారు.

లోకహితుడు మాస్టర్ ఈకే


శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో అతిథులు

తాటిచెట్లపాలెం: తన జీవితాన్ని సమాజ శ్రేయస్సు కోసం సమర్పించిన మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య లోకహితుడని జగద్గురు పీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ అన్నారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఈకే సంస్కృతి సదన్‌లో సోమవారం మాస్టర్ ఈకే 40వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ఈకే పుణ్యతిథిని మాస్టర్ ఈకే పూర్ణిమగా ప్రతీ ఏటా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథి ధనిష్టా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కంభంపాటి పార్వతీకుమార్ తనయుడు కె.గురుప్రసాద్ మాట్లాడుతూ జగద్గురు పీఠం, ధనిష్టా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న వృత్తి విద్యా కోర్సుల ద్వారా వందలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఆరు నెలల పాటు నిర్వహించిన టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. 40 మంది పేద పిల్లలకు దుస్తులు అందించారు. మాస్టర్ ఈకే మనవడు, హోమియో వైద్యుడు డాక్టర్ ఎక్కిరాల అనంత్, సంస్థ సభ్యులు పాల్గన్నారు.